

పిల్లలు

నీతి కథలు,పాటలు,పెంపకం

నాటక కథా వాచకము




సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2030020025558

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

నాటకకథావాచకము

మొదటితరగతి.

[illegible]

[illegible]ము.

[illegible] గారలు, బి. ఏ., ఎల్. టి.,

[illegible].

ప్రకాశకులు:

వేంకటరామ్ అండ్ కో.,

హెడ్డాఫీసు:—ఏలూరు.

రామా [illegible], ఏలూరు.


1932.

[వెల 0—2—0

నాటకకథావాచకము

మొదటి తరగతి.

1. కాకి - నక్క.



1. కాకి.

ఒక కాకి మాంసపుముక్కను నోటఁ గఱచికొని వచ్చెను. అది యొక చెట్టుకొమ్మమీఁద కూర్చుండెను. ఆమాంసపుముక్కను ఒకనక్క చూచెను. నక్క దానికోరికగొని యుండెను. కాకిని మోసపుచ్చి, మాంసపుముక్కను పుచ్చుకొనవలెనని నక్క తలంచెను.

"ఓ, కాకిబావా! నీ పాటను విని చాల కాలమైనది. నీ కంఠము చాల యింపుగా నుండును. ఒక్క పాటను పాడుము. విని సంతోషించెదను" అని నక్క పొగడెను. కాకి దాని మాటలకు ఉబ్బెను. 'కా—కా' అని యఱచెను. మాంసపు ముక్క క్రిందఁబడిపోయెను. ఆ ముక్కను నక్క యెత్తుకొని పాఱిపోయెను.

2. ప్రశ్నలు.

1. కాకినోట నేమియుండెను?
2. దానినిఁ జూచి నక్క యేమనుకొనెను?
3. కాకిని నక్క యేమని యడిగెను?
4. కాకి పాడినపుడు మాంసపుముక్క యేమాయెను?
5. మాంసము క్రిందఁబడినపుడు నక్క యేమిచేసెను?

3. సామెతలు.

1. కాకిచూపు:- కాకి చాల దూరమువఱకుఁ జూడగలదు.
2. నక్కజిత్తులు:- నక్క ఉపాయము గలదని వాడుక.

4. వ్రాయుము.

1. కాకి ముక్కు. 2. చెట్టుకొమ్మ. 3. నక్కతోఁక.





5. చేతిపని.

1. కాకి ఈఁక:- పుల్లతోఁగాని, పేడుతోఁగాని, కాగితముతోఁగాని.
2. కాకిముక్కు:— అట్టతోఁ గత్తిరించుట.

6. వస్తుపాఠము.

నక్క పొలములలో దిరుగును. భూమిలోఁ గన్నము చేసికొని యుండును. రాత్రివేళఁ గూయును. ఊరిలోనికివచ్చి కోళ్ళనెత్తుకొని పోవును. నక్క మాంసమును దినును. ఇది కొంతవఱకు కుక్కను బోలియుండును. దీనితోఁక కుచ్చువలె నుండును.

కాకి ఊరిలో నుండు పక్షి. దీని ముక్కు గట్టిగా నుండును. ఇండ్లచుట్టును దిరుగుచుండును. మెతుకులను, గింజలను దినుచుండును. ఇది చెట్లమీఁద గూడుకట్టుకొనును. రాత్రి వేళ గూటిలో నిద్రించును. తెల్లవాఱఁగనే లేచి కూయును. కాకులు కూసినపుడు తెల్లవాఱినదని మనకు గుఱుతు.

7. నాటకము.

నక్క:— నేను కడుపులో మాడుచున్నాను. ఎక్కడ తిరిగినను
తిండికేమియు దొఱకలేదు. (పైకి చూచి)

తే. గీ. కాకి అదిగో! మాంసపుముక్క కలదు నోట
దగ్గఱకుఁ జేరరానిమ్ము దాని నిపుడు
మోసమునుజేసి మాంసంబు దీసికొనెదఁ
హెచ్చు పొగడిన నుబ్బు నీ పిచ్చి కాకి.
ఆ! మేలు. వచ్చి యీచెట్టుమీఁదనే వ్రాలినది.

కాకి:—(తనలో) నక్క చెట్టుక్రిందఁ గూర్చున్నది. నావంకనే చూచుచున్నది.

నక్క:—కాకిబావా! నిన్ను జూచి ఎంతకాలమైనది!

తే. గీ. బాగుగాఁ బాడఁగలవు నీపాట వినఁగఁ
గోరి యిచ్చటఁ గూర్చుంటిఁ గొంచెమైన
పాట వినుపింపు మిప్పుడు బావ! నేను
మనసు సంతోషపడునట్లు వినెద దాని.

కాకి:—(తనలో) పాపము! నక్క మంచిది. నాకోసము వచ్చినది. నాపాటలను వినుపించెదను. (కా-కా-యని కూయును.) అయ్యో! నానోటిలోని మాంసపు ముక్క క్రిందఁ బడిపోయినది.

నక్క:—(తనలో) కావలసినపని యైనది. మాంసపు ముక్క దొరకినది. దీనిని నోట గఱచికొని పోయెదను. (మాంసమును ఎత్తికొని పోవును.)

కాకి:—అయ్యో! ఎంతమోసపోతిని! మాంసమును కష్టపడి తెచ్చికొంటిని. తినుటకు ప్రాప్తిలేకపోయెను.

ద్విపద. ఒరుల పొగడ్తకు గరువింపరాదు.
గరువించి కోల్పోతిఁగాదె మాంసమును.

8. కీర్తన.


ఒరులు నిన్నుఁ బొగడఁగానె యుబ్బిపోకు మెప్పుడున్
బరుల మాటలందు నిజము నెఱిఁగి తిరుగఁగావలెన్॥

తెలివిలేని కాకి వెదకి తెచ్చికొన్న మాంసమున్
సులువుగాను నక్కమంచి పలుకులాడి పొందదే ॥౭॥

9. లెక్కలు.

1. ఒక నక్కకును ఒక కాకికిని\ఁ గలిసి యెన్నికాళ్లు ?
2. కాకికంటె నక్కకు ఎన్నికాళ్లు ఎక్కువ ?
3. రెండుకాకుల కెన్నికాళ్లు ?
4. నక్కకాలు ఒకటి విఱిగినది. ఇ\ఁక నెన్ని కాళ్ళతో నడుచును ?

2. సింహము - చిట్టెలుక.



1. కథ.

ఒక సింహము నిద్రపోవుచుండెను. ఒక చిట్టెలుక దాని పైకెక్కి యాటలాడుచుండెను. సింహము మేలుకొనెను. సింహము లేచి యెలుకను బట్టుకొనెను.

చిట్టెలుక వణకుచు నన్ను విడిచి పెట్టుము. 'నీకు మేలు చేయుదును' అనెను. "నీవు నాకేమి మేలు చేయఁగలవు?" అని నవ్వి, సింహము దానిని విడిచిపెట్టెను.

కొన్నినాళ్ళకు సింహము వలలోఁ జిక్కుకొనెను. వల నుండి తప్పించుకొనలేకపోయెను. సింహము గర్జించెను. సింహపు కేక చిట్టెలుక వినెను. విని పరుగెత్తికొని వచ్చెను. వలత్రాళ్లు

కొఱికివేసెను. సింహము వలఁ దప్పించుకొని వెళ్ళిపోయెను.

2 ప్రశ్నలు.



1. సింహము ఏమిచేయుచుండెను ?
2. చిట్టెలుక సింహము నేమిచేసెను ?
3. సింహము లేచి ఏమిచేసెను ?
4. సింహమును చిట్టెలుక యేమని వేఁడెను ?
5. సింహము చిట్టెలుక నేమిచేసెను ?
6. సింహమున కేమి కీడు గలిగెను ?
7. చిట్టెలుక వలను ఏమిచేసెను ?
8. సింహము ఏమైనది ?

3. సామెతలు.

1. సింహబలము:—సింహము మిక్కిలి బలమైన జంతువు. మృగరాజు.
2. ఎలుకపన్ను:—పదునుగ నుండును.

4. వ్రాయుము.

1. ఎలుకతోఁక. 2. వల. 3. సింహముతోఁక.

5. చేతిపని.

1. వల:—దారముతోఁ జేయవలెను.
2. ఎలుకతోఁక:—మట్టితోఁ జేయవలెను.

3. సింహముతోఁక:—పుల్లలతోను కాగితముతోను జేయవలెను.

6. వస్తుపాఠము.

1. సింహము అడవులలో నుండును. దీనిని సర్కసు కంపెనీలవారు బోనులలో నుంచుదురు. ఇది జంతువులన్నిటిలో బలమైనది. దీని నడుము చాల సన్నము. మగసింగమునకు మెడమీఁద జూలుండును. సింహము భయంకరమైనది. ఇది గర్జించును. సింహము మృగముల న్నిటికిని రాజు.

2. ఎలుక గింజలను దినును. ఇది కన్నములను ద్రివ్వి అందులో నుండును. ఇండ్లకప్పులలోఁ దిరుగుచుండును. ఎలుక బట్టలను, పుస్తకములను కొట్టివేయును. దీనిపన్ను కఱకుగా నుండును. వేగముగాఁ బరుగెత్తఁ గలదు.

7. నాటకము.

సింహము:-అబ్బా! చాలబడలికగానున్నది. ఇక్కడఁగొంచెముసేపు నిద్రపోయెదను.

చిట్టెలుక:-(వచ్చి) ఏమిది! ఇట్టి చక్కనివస్తువును నేనెప్పుడును చూడలేదు. దీనిపైకెక్కి ఆడుకొందును. మెత్తగానున్నది.

(సింహముపైఁ దిరుగును.)

సింహము:—(మేలుకొని) ఆ! ఏమి నీపొగరు! నామీదనే గంతులు వేయుచున్నావా? నీకుఁదగిన శాస్తిచేసెదను. చూడుము. (ఎలుకను బట్టుకొనును).

చిట్టె:—(గజగజ వణకుచు)

తే. గీ. వదలు నన్నుఁ జంప నీకేమి వచ్చునయ్య
చంపకుండిన నీకు నే సాయపడెద

సింహ:—(నవ్వుచు)

చిన్నదానవు నాకేమి చేయఁగలవు
విడచినాఁడను పొమ్మిఁక జడుపు లేక.

సింహ:—అయ్యో! వేటకాండ్రు వలలోఁ జిక్కితిని. వల చాల గట్టిగా నున్నది. త్రెంపఁజాలకున్నాను. ఇంక జావు నిజము.

తే. గీ. వలను జిక్కితి నన్నుఁ గాపాడుమయ్య!
శంకరా! నీవె నాకింక శరణమయ్య!
బలము చాలకయున్నది వలను ద్రెంపఁ
జావుఁ దప్పించి మృగరాజుఁ బ్రోవుమయ్య.

చిట్టె:—(వచ్చిచూచి) అయ్యో! పాపము! నన్ను ఈ సింహము మునుపు కాపాడినది. ఇప్పుడు వలలోఁ బడినది, నేను వలత్రాళ్ళను కొఱికివేసెదను. (వలను గొఱుకును.)

సింహ:—(బయటికివచ్చి) మిత్రమా! చిట్టెలుకా! నీవు నా ప్రాణములను నిలువఁబెట్టితివి. నీ మేలును మఱువఁ జాలను.

చిట్టె:—మునుపు నన్నుఁ జంపకుండ విడిచిపెట్టితివి. బ్రదికియున్నాను. గనుక నిన్నుఁ గాపాడఁగలిగితిని.

సింహ:—ఇఁకమీఁద మనము స్నేహితులముగా నుందము. నా గుహాకుఁ బోవుదము. రమ్ము. (ఇద్దఱును బోవుదురు.)

8. పద్యము.

ఎలుక:–1. పరుల కెగ్గుదలంచ దగదు నే నుపకారము గలుగ జేసినాను
ఎలుకనైన సింగమునకు నే నుపకారము చేయఁ గలిగితి ।

2. కరుణతోడ సింగ మిప్పుడు కాచివిడిచె నన్నుఁ దాఁ
గరుణతోడఁ గావకున్న మరణమొంది యుందునే ।

సింహ:–1. నేను గొప్పవాఁడ ననుచు నెంచరాదు గనుకను
దాన హాని కలుగకుండ దప్పుకొంద నెప్పుడున్ ।

2. ఎన్నటికిని చిన్నవారి నిసడింపరాదుగా ।
చిన్నదైన యెలుక నాకుఁ జేయలేదె సాయమున్?

9. లెక్కలు.


1. ఎలుకకుఁ గాళ్ళెన్ని? రెండు ఎలుకల కెన్నికాళ్ళు? రెండు సింహముల కెన్నికాళ్ళు?
2. మూఁడుఎలుకల కెన్నితోఁకలు? ఎన్ని చెవులు? ఎన్నికాళ్లు?
3. నాలుగు సింహముల కెన్నితలలు?
4. దినమున కొక్కలేడిని సింహముతినును. వారమున కెన్నిటినిఁ దినును?
5. నిముసమునకొక త్రాటిని ఎలుక కొఱుకును. ఆఱుత్రాళ్ళను ఎన్ని నిమిషములకుఁ గొఱుకును?

6. నిముసములో ఎలుక రెండు గజములు పోవును. మూఁడు నిముసములలో ఎన్ని గజములు పోవును?

7. సింహము గడియకు మూఁడు క్రోసుళ్ళు పరుగెత్తును? ఆఱు క్రోసుళ్ళు ఎన్ని గడియలలో పరుగెత్తును?

---

3. చిఱుతపులి - కొంగ.



1. కథ.

ఒక చిఱుతపులి నోటిలో ఒక ఎముక గ్రుచ్చుకొనెను. చిఱుతపులి చాల బాధ పడుచుండెను. ఒక కొంగ చిఱుతపులి బాధను జూచెను. 'నీనోటిలోని యెముకను దీసెదను, నాకేమి

యిచ్చెదవు' అని కొంగ అడిగెను. 'ప్రియము, గొప్ప బహుమాన మిచ్చెదను' అని పులి చెప్పెను.

పులి నోరు తెఱచెను. కొంగ మెడ పొడవైనది. దానిని పులినోటిలోఁ దోపెను. ముక్కుతో యెముకను బట్టిలాగెను. పులి చాల సంతోషించెను. కొంగ 'బహుమానము నిమ్ము' అని అడిగెను.

'నీ మెడను నా నోటిలోఁ బెట్టితివి. అప్పుడు కొఱికిన యెడలఁ జచ్చి పోవుదువు. కొఱుకకుండ నిన్ను బ్రతికించితిని. అదియే గొప్ప బహుమానము' అని చెప్పెను.

2. ప్రశ్నలు.

1. చిఱుతపులికి నోటిలో నేమి గుచ్చుకొనెను?
2. అందువలన దానికేమి కలిగినది?
3. కొంగ చిఱుతపులి కేమిచేసెను?
4. కొంగకేమియిచ్చెదనని పులిచెప్పినది?
5. తుదకేమి చెప్పెను?

3. సామెతలు.


1. కొంగమెడ పొడవైన మెడ.
2. కొంగకాళ్ళు సన్నని పొడవైన కాళ్ళు.
3. కొంగ జపము దొంగ వేసము.

4. డ్రాయింగు.


1. పులిగోరు.



2. కొంగ మెడ.



3. ఎముక.



5. చేతిపని.

1. ఎముక - మట్టితో. 2. కొంగ కాలు - పుల్లలతో.
3. పులిగోరు - కాగితముతో.

6. వస్తుపాఠము.

1. చిఱుతపులి అడవులలోను, పొదలలోను నుండును. కుక్కలను, కుందేళ్ళను, మేకలను బట్టుకొని తినును. ఇది పిల్లిని బోలియుండును. రాత్రులయందు ఆహారము కొఱకు దిరుగును. దీని యొడలిమీఁద చాఱ లుండును. చూచుటకు భయంకరముగ నుండును.

2. కొంగ నీటి ఒడ్డున నుండును. చేఁపలను దినును. నీటియడుగున నుండు చేఁపలను బట్టుకొనగలదు. దీనిముక్కు మెడ పొడవుగనుండును. నీటిలో మెడ పఱకు ముంచి చేఁపలను బట్టును. దీని కాళ్లు పొడవుగ నుండును. కొంచెము లోతు నీళ్ళలో నిలువఁ గలదు. దీని కన్నులు నీటిలోపలి చేఁపను జూడఁగలవు.

7. నాటకము.

చిఱుతపులి:—నా గొంతుకలోఁ జాలబాధగ నున్నది.

ఆ. వె. గ్రుక్కఁ(బ్ర)మ్మకుండఁ గొఱికి మాంసంబును
సమలకుండ తింటి; నెముక యొకటి
గొంతులోనఁ గ్రుచ్చుకొనియెఁ దాళఁగఁజాల
బాధకింక; ఎముక వచ్చుటెట్లు?

కొంగ:—(ప్రవేశించి) ఓ చిఱుతపులీ! నీ గొంతుకలో నొక
యెముక గ్రుచ్చుకొన్నదని విన్నాను. చాల బాధ
పడుచున్నావఁట.

చిఱుతపులి:—అవునమ్మా! నా బాధ దేవునకుఁ దెలియవలె.
గొంతుకంతయు వాచినది.

కొంగ:—నా మెడ పొడవైనది. నీనోటిలోఁ దూర్చి యెము
కను లాగెదను. నాకేమి బహుమాన మిచ్చెదవు?

చిఱుతపులి:—గొప్ప బహుమతి నిచ్చెదను. తీయుము.

కొంగ:—(ముక్కుతో నెముకనులాగి) ఇదిగో! ఎంత యెము
కయో చూడుము.

చిఱుత:—అమ్మయ్యా! నా బాధ గట్టెక్కినది. నీకుఁ జాల
పుణ్యము వచ్చును.

కొంగ:—నాకు బహుమతిని యిమ్ము.

చిఱుత:—ఓకొంగా! నీవు వెఱ్ఱిదానవు.

ఆ. వె. పొడవుగలుగు నీదు మెడను నా నోటిలోఁ
బెట్టినపుడు కొఱికివేయకుండ
బ్రతుకనిచ్చినాఁడ బహుమాన మిదె నీకు
వేఱె యడుగనేల? వెడలి పొమ్ము.

నీతి.


చెడ్డవారి కెపుడు మేలు చేయఁ బోకుము
చెడ్డవారు తిరిగి మేలు చేయఁదలఁపరు
చిఱుతపులికి కొంగ మేలుచేసి మున్నుతాఁ
దిరిగి పొందినట్టి మేలు తెలిసిపోయెఁగా ॥చెడ్డ॥

9. లెక్కలు.

1. ఒక పులిమీఁదఁ బది చాఱలుండును, రెండు పులుల కెన్ని చాఱలుండును?
2. నాలుగు కొంగల కెన్ని కాళ్లుండును?
3. ఒక కొంగ దినమునకు 8 చేఁపలను తినును. రెండు కొంగ లెన్నిఁటిని తినును?
4. కొంగ నిముసమునకు 4 గజము లెగురును. నాలుగు నిముసములలో నెన్ని గజములు పోవును?
5. పులి గంటకు అయిదు మైళ్ళు పఱుగెత్తును. పది మైళ్లు పోవుటకెన్ని గంటలు పట్టును?

---

4. తోఁడేలు - మేఁకపిల్ల.



1. కథ.

గొల్లవాని మందలో నొక మేఁకపిల్ల కలదు. తన యిష్టము వచ్చినట్లుగాఁ దిరుగఁదలఁచెను. "అమ్మా! నేను అడవినిఁ జూచివచ్చెద"నని తల్లిని అడిగెను. తల్లి "పోవద్దని" యెంతయో చెప్పెను. మేఁక పిల్ల తల్లిమాట వినలేదు. అడవికిఁ బోయెను. అచటఁ జాలసేపు తిరిగెను. దానికి దాహమైనది.

సముద్రాప్రుట కొక యేటికిఁ బోయెను. అచ్చట నొక తోఁడేలుండెను. అది మేఁకపిల్లను బట్టుకొనెను. "తల్లిమాట వినకుండ వచ్చితిని. అపాయము వచ్చినది." అని మేఁకపిల్ల విచారించెను, తోఁడేలు దానినిఁ జంపి తినివేసెను.

2. ప్రశ్నలు.

1. మేఁకపిల్ల ఎచ్చటనున్నది ?
2. దానికేమి బుద్ధిపుట్టినది ?
3. తల్లి ఏమి చెప్పినది ?
4. మేఁకపిల్ల ఏటికి ఎందుకుఁబోయెను ?
5. అచ్చట ఏమి జరిగినది ?
6. మేఁకపిల్ల ఏమని విచారపడెను ?

3. సామెతలు.

1. మేఁకపోతు గాంభీర్యము—పిఱికితనమును కలిగియుండియు ధైర్యమును నటించుట.

4. డ్రాయింగు.

తోఁడేలు చెవి



మేఁకగిట్ట



మేఁకతోఁక



6. వస్తుపాఠము.

1. మేఁక సాధువైన జంతువు. మేఁకలను గొల్లవారు పెంచుదురు. ఇది అన్ని ఆకులను దినును. దీనిపాలు పథ్యము.

5. చేతిపని.

1. తోఁడేలుచెవి - అట్టతో గత్తిరించవలెను.
2. మేఁకగిట్ట - మట్టితోఁ జేయవలెను.
3. మేఁకతోఁక - కాగితముతోఁ జేయవలెను.

నకు బనికివచ్చును. మేఁక కొండలపై కెక్కి మేతఁ మేయును. దీని తోఁక కుఱుచ. కాళ్ళుపొడవు. దీనికి సన్నని చీలిన గిట్ట లుండును.

2. తోఁడేలు క్రూరజంతువు. ఇది మేఁకపిల్లలను లేడి పిల్లలను చిన్న చిన్న జంతువులను జంపి తినును. ఇది గ్రామములలోఁ దిరుగదు. అడవులలోను పొలములలోను దిరుగును. ఇది ఆకారములో జాలవఱకు కుక్కను బోలియుండును.

7. నాటకము.

మేఁకపిల్ల:—అమ్మా!

ఆ. వె. అడవిలోన దిరిగి ఆకలంబుల మేసి
నీరుద్రావి యిల్లుఁ జేరకుండఁ
గొంకి కట్టఁబట్టి గొల్లండు మందలోఁ
దూఱునట్లు నన్నుఁ దోలుచుండు.

తల్లి:—ఓసీ! నీవు పసిపిల్లవు. ఆసలకుఁ బోయిన యెడల ఆపద కలుగును. అందుచేత నిన్ను పోనియ్యకున్నాఁడు.

మేఁకపిల్ల:—అట్లుకాదు. ఈదినమున నేను అడవికిఁ బోయి మేసివచ్చెదను.

తల్లి:—వెళ్ళవద్దు. నీకుఁ దెలియదు. అచ్చటఁ గ్రూరజంతువు లుండును. ఆపదను పొందెదవు. నామాట వినుము. వెళ్ళవద్దు.

మేఁకపిల్ల:- ఏమైనను సరే! నేను వెళ్ళకమానను. అడవినిఁ జూచి రావలయును. (అనిపోవును.)

తోఁడేలు:-(ప్రవేశించి) అదిగో! చక్కని మేఁకపిల్ల వచ్చినది. దీనినిఁ జంపి తినెదను. నాకడుపు నిండఁగలదు.

మేఁకపిల్ల:-అయ్యో! అదిగో! తోఁడేలు వచ్చుచున్నది. నామీఁదఁ బడును కాఁబోలు!

ఆ-వె. అమ్మమాట వినక అడవికి వచ్చితి
నెవరు దిక్కునాకు నిపుడుప్రాప
దుమికి వచ్చుచుండెఁ దోఁడేలు నామీఁది
కెట్లు తప్పుకొందు నిచటినుండి.

తోఁడేలు:-(మేఁకపిల్లను జంపి) ఆహా! నేఁడు నాకుఁ గడుపు నిండ ఆహారము దొరకినది. చాల సంతోషముగా నున్నది.

8. కీర్తన.

పెద్దవారి మాటలన్ । వినక తిరుగు వారికిన్
ఎద్దియైన హానివచ్చు । నిక్కతప్పదెన్నఁడున్ ॥పెద్ద॥
తల్లిమాట వినక మేఁక । పిల్ల యడవికేఁగి తోఁ
డేళ్ల వాతబడియెఁ దోఁటి । పిల్లలన్నియుండగాన్ ॥పెద్ద॥

9. లెక్కలు.

1. తోఁడేలునోటిలో ఆఱు పండ్లున్నవి. పది తోఁడేళ్ళ కెన్ని పండ్లుండును?

2. తోఁడేలునకు నాలుగుకాళ్లు. కాలికి 'నాలుగు గోళ్ళు- మొత్తమెన్ని గోళ్ళు కలవు ?

3. మేఁకపిల్లకు తోఁడేలునకుఁ గలిసి యెన్ని కాళ్ళు ?

4. మేఁకపిల్లకొక్క-చెవి తెగిపోయినది. ఇంకెన్నియుండును ?

5. మేఁకకు నాలుగుపిల్లలుండెను. ఒక్క- దానిని తోఁడేలు తినెను. ఒక్కటి పాఱిపోయినది. ఇంకెన్ని పిల్లలుండెను ?

---

5. పిల్లులు - రొట్టెముక్క.



1. కథ.

రెండు పిల్లులుకలిసియొకరొట్టెముక్కను దెచ్చికొనెను. దానిని సమముగాఁ బంచుకొనవలసి యుండెను. భాగములు

కుదరక పోట్లాడుకొనుచుండెను. అచ్చటనొకకోఁతి కన్పడెను. "రొట్టెముక్కను బంచిపెట్టు" మని కోఁతిని అడిగెను. ఆకోఁతి దానిని రెండు ముక్కలుగాఁ జేసెను. ఒక త్రాసులో రెండు వైపులను బెట్టెను. త్రాసులో నొకవైపు క్రిందికి దిగెను. ఆ వైపు ముక్కలో సగము కొఱికి తినివేసెను. రెండవవైపు క్రిందికి దిగెను. మఱల నిందులో సగము కొఱికి తినివేసెను. మొదటివైపు క్రిందికి దిగెను. ఇట్లు తూనిక కుదురకుండఁజేసి కోఁతి రొట్టెముక్క నంతయుఁ దినివేసెను. పిల్లులకు ఏమియు మిగులలేదు.

2. ప్రశ్నలు.



1. పిల్లులు దేనినిఁ దెచ్చికొనినవి?
2. వానికి పోట్లాట యేల వచ్చినది?
3. కోఁతిని యేమనికోరెను?
4. కోఁతి యేమిచేసినది?
5. తుదకు పిల్లులగతి యేమైనది?

3. సామెతలు.

1. కోఁతి పంచాయతి:—అక్రమపు తీర్పు.
2. కోఁతి మొగమువాఁడు:—అందములేనివాఁడు.
3. పిల్లికి బిచ్చము పెట్టఁడు:—కొంచెమైనను దానము చేయఁడు.
4. కోతిచేష్టలు:—ఆకతాయిచేష్టలు.
5. పిల్లినడక:—చప్పుడు కాకుండ నడుచుట.

4. డ్రాయింగు.

1. త్రాసు. 2. కోఁతిచేయి. 3. పిల్లితోఁక.


5. చేతిపని.

1. త్రాసు:—కాగితముతోను పుల్లలతోను.

2. కోఁతిచేయి:—మట్టితో.

3. పిల్లితోఁక:—కాగితముతో.

6. వస్తుపాఠము.

1. పిల్లి మనయిండ్లలోఁ దిరుగుచుండు జంతువు. దీని కాళ్ళక్రింద మెత్తని దిండ్లుండును. పిల్లి నడచు నపుడు కొంచె మైనను చప్పుడుకాదు. ఇది చీకటిలో బాగుగాఁ జూడఁగలదు. దీనిగోళ్ళు పులిగోళ్ళవలె నుండును. వానిని లోనికి ముడిచి కొనఁగలదు.

పిల్లి యెలుకలను వేఁటాడును. అది మాంసము దినును. ఇంటిలోఁ దిరుగుచు మూఁతలు పడఁగొట్టి పాలు, మీఁగడఁ దినును. దీని కండ్లు పగలు పచ్చగా నుండును. రాత్రులందు నల్లగా నుండును.

2. కోఁతి వనములోఁ దిరుగు జంతువు. దీనికి మనుష్యులవలె కాళ్ళు చేతులు ఉండును. మొగము కూడ

కొంతవఱకు మనుష్యుని బోలియుండును. దీనికి తోఁకకలదు. కోఁతి చెట్లమీఁద పఱుగెత్తగలదు.

కోఁతి ఫలములనుతినును. పండ్లను మనుష్యులవలెఁజేతితో నొలిచి ముక్కలు చేసికొని నోటిలో వేసికొనును. ఇది బియ్యము, పప్పులు మొదలగునవి తినును. దీని మెడక్రింద రెండు తిత్తులుగలవు. ఆహారమును ఆతిత్తులలో నిలువఁబెట్టుకొనును. కోఁతి తన చిన్న పిల్లలను కడుపున కంటించుకొని పోవును.

7. నాటకము.

మొదటిపిల్లి:—రొట్టెముక్క నీ నోటిలోనే యుంచుకొంటివి. నాసగము నాకిచ్చివేయుము.

రెండవపిల్లి:—ఇందులోఁ గొంటికి నీకుకొంతయిచ్చెదనురమ్ము.

మొదటిపిల్లి:—అట్లు పనికిరాదు. సమానముగఁబంచి యివ్వవలెను.

రెండవపిల్లి:—తూఁచి పంచుట నాచేతగాదు.

మొదటిపిల్లి:—అదుగో! కోఁతి వచ్చుచున్నది. దానికి చేతులున్నవి త్రాసులోపెట్టి తూఁచి పంచి పెట్టఁగలదు. రొట్టెముక్కను కోసిచేతికిమ్ము.

రెండవపిల్లి:—ఓ కోఁతిబావా! మాకు ఈ రొట్టెముక్కను సమానముగాఁ బంచిపెట్టుము.

కోఁతి:—(తనలో) మంచిసమయము వచ్చినది! మోసపుచ్చి యీ రొట్టెముక్కను మ్రింగివేసెదను. (పైకి.)

ఆ. వె. రొట్టెముక్క కొఱకు ఇట్టుల మీరలు
తగవు లాడవలదు దానిపనిని
నేను తీర్చఁగలను గాన నా రొట్టె నా
చేతి కిచ్చి వినుఁడు చెప్పినట్లు.

మొదటిపిల్లి :—సరే! అటుల నేవి నెదము. మాతగవు తీర్చుము.

రెండవపిల్లి:—రొట్టెముక్క నీయిష్టము వచ్చినట్లు పంచుము. (ఇచ్చును.)

కోఁతి:—ఇష్టము వచ్చినట్లుకాదు. ఇదిగో! తాసు. తూఁచెదను చూఁడుడు. (త్రాసులో రెండువైపులఁ బెట్టును.)

రెండవపిల్లి:—కుడివైపుముక్క పెద్దదయినది.

కోఁతి:—దానికేమి లే సరిచేసెదను (పెద్ద ముక్కలో సగము తినును)

రెండవపిల్లి:—అయ్యో! ఎడమవైపుముక్క బరువైనది!

కోఁతి:—ఈముక్కను తగ్గించెదను. (ఇందులో సగముతినును.)

రెండవపిల్లి:—తూనిక కుదురునటుగా లేదు.

కోఁతి:—అవును నిజమే. ఈపనిసాగదు. (అని రెండుముక్కలు తినివేయును)

మొదటిపిల్లి:—మాకేదీ? రొట్టె?

కోఁతి:—కుదురనప్పుడు ఏమిచేయఁగలము. ఇటువంటి ఆహారము నెన్నఁడును దెచ్చికొనకుడు. లేచి పొండు (అని వెళ్ళిపోవును.)

రెండవపిల్లి:—ఛీ! మన తెలివితక్కువ ఎంతవఱకుఁదెచ్చినది.

తే. గీ. కష్టనిష్ఠురములఁబడి కాంచినట్టి
రొట్టెముక్కను కోఁతికిఁ బెట్టి మనము
చేతులాడించుకొనుచును జింతతోడఁ
బోవవలసెను చూచితే పోరు ఫలము.

మొదటిపిల్లి:—మనబుద్ధితక్కువకు మనమే చెంపలువాయించు
కొనవలెను. (రెండుపిల్లులుపోవును.)

8. కీర్తన.


పోరునష్టము పొందులాభము పుడమిలో నెవ్వరికిన్
లేరులాభముఁ బొందువారలు పోరుగాంచినపిమ్మటన్ ||పోరు||
కోరి రొట్టెను దెచ్చుకొన్నను కుడువఁగల్గెనె పిల్లులున్
తారుమారుగ గోఁతిమెక్కెఁగ దారిబట్టుట చూడమే ||పోరు||

9. లెక్కలు.

1. తాసులో రెండు రొట్టెముక్క లున్నవి. ఒకటి పదితులములు. ఇంకొకటి 3 తులములు. రెండును గలసి యెన్ని తులములు?
2. పదితులములముక్కలో నాలుగుతులములు కొఱికెను. మిగిలిన దెన్నితులములు?
3. తాసుపళ్ళెమునకు 3 త్రాళ్ళు కట్టబడియున్నవి. రెండుపళ్ళెముల కెన్నిత్రాళ్లు?
4. తొమ్మిఁదితులముల రొట్టెను మూఁడు సమానపు ముక్కలు చేసిన ఒక్కొక్కముక్క ఎన్నితులములుండును?

6. ఏనుఁగు - మొసలి.

1. కథ.



ఒక అడవిలోఁ బెద్ద చెఱువు ఉన్నది. ఆ చెఱువులో నొక మొసలి యుండెను. ఆచెఱువులోని నీరు త్రాగుటకుఁ గొన్ని యేనుఁగులు వచ్చెను. అందులో ఒక యేనుఁగు చాల బలముగలది. అది చెఱువులో దిగి తొండముతో నీళ్ళుపీల్చి చిమ్ముచుండెను. చెఱువంతయుఁ గలియఁ దిరుగుచుండెను.

ఏనుఁగుపాదము మొసలిమీఁదఁ బడెను. మొసలికిఁ జాల కోపము వచ్చినది. అది యేనుఁగుకాలు పట్టుకొనెను. ఏనుఁగు కాలు విదలించెను. మొసలి విడువలేదు. ఏనుఁగు బలముకొద్ది లాగెను. మొసలిని కదిలించలేకపోయెను.

ఇట్లు చాలదినములు పోరాటము జరిగెను. ఏనుఁగునకు ఆహారము లేదు. ఏనుఁగు బలము తగ్గిపోయెను. చివఱకుఁ జేయునది లేక దేవునిఁ బ్రార్థించెను. దేవుఁడు చక్రమును బంపి మొసలినిఁ జంపెను. ఏనుఁగును రక్షించెను.

2. ప్రశ్నలు.

1. మొసలి ఎచ్చటనుండెను ?
2. ఏనుఁగు ఏమిచేసినది ?
3. మొసలికిఁ గోప మెందుకు వచ్చెను ?
4. ఏనుఁగు బల మేల తగ్గిపోయెను ?
5. చివఱకు ఏనుఁగు ఏమిచేసినది ?
6. దేవుఁడు వచ్చి యేమిచేసెను ?

3. సామెతలు.

1. ఏనుఁగు బలము :—మిగుల బలముకలది.
2. మొసలి పట్టు :—ఎంతకును విడువనిపట్టు.
3. చెఱువంత విస్తరి :—చాల పెద్ద ఆకు.

4. డ్రాయింగు.

1. ఏనుఁగుకాలు.   2 మొసలినోరు.





5. చేతిపని.

2 ఏనుఁగుకాలు:—మట్టితోఁ జేయవలెను.

2. మొసలినోరు:—అట్టతోఁ గత్తిరించవలెను.

6. వస్తుపాఠము.

1. ఏనుఁగు:—ఇది జంతువులన్నిటిలో మిగుల బలము గలది. దీనిశరీరము చాల పెద్దది. ఏనుఁగు మాంసమును తినదు. ఆకులు, రెల్లు ఉలవలు, సెనగలు, మొదలగు గట్టి ధాన్యములను తినును. తుండము చివర సన్నని వ్రేలుండును. దానితో నేలమీఁదినుండి సూదినికూడ ఎత్తగలదు. దీని చెవులు చేటలవలెఁ బెద్దవిగ నుండును. కన్నులు చాల చిన్నవి. మగ యేనుఁగునకు రోకలియంత దంతములు రెండుండును.

2. మొసలి:—మొసలి నీటిలోఁ దిరుగు జంతువు. నీటిలో నున్నపుడు ఎంత పెద్ద జంతువునైనను బట్టుకొని యీడ్వఁగలదు. నీటివెలుపల దీనిబలము అక్కఱకురాదు. దీనినోరు చాల పెద్దది. నోటిలో వంకరకోఱలుండును.

7. నాటకము.

పెద్దఏనుఁగు:—ఓ ఏనుఁగులారా!

తే. గీ. ఉదయముననుండి అడవిలోఁ జెదరకుండ
తిరిగియుంటిమి, అదిగో! దగ్గఱ న చెఱువు
గలదు, దానిలో నీరుఁ ద్రాగఁగవలయు
బోవుదమురండు మనకింకఁ బ్రొద్దులేదు.

చిన్నఏనుఁగులు:—అవును, అది చాల పెద్ద చెఱువు. దీనిలో ఈదులాడవచ్చును. నీరుఁ ద్రాగవచ్చును. ఎండలోఁ దిరిగిన ఆయాస మంతయును దీఱును.

పెద్దఏనుఁగు:—ఏనుఁగులారా! నేను చెఱువులో ఈఁదు చున్నాను. మీలో ఎవరైనను సరే! నన్ను ముట్టుకొనుఁడు. (ఒకదాని వెనుక నొకటి చెఱువులో దుముకును.)

మొసలి:—(తనలో) నేను చాలకాలమునుండి ఈ మడుగులో ఉన్నాను. నేఁడు ఏనుఁగుల గుంపువచ్చి చెఱువును గలఁచివేయు చున్నవి. నాకు నిలుచుటకుఁ దావు లేకున్నది.

తే. గీ. నీటిలోనుండి అవలకు దాటి చనిన
గవ్వకేనియు నేఁ గొఱగాను నిజము
తనదు బలముకన్నను మించు స్థానబలము
కాన నేనుఁగు బట్టెదఁ గదలకుండ.

(పట్టుకొనును.)

పెద్దఏనుఁగు:—నా ముందుకాలును ఏదియో పట్టుకొనినది. తొండముతో గుంజి పాఱవేసెదను. (లాగును.)

చిన్నఏనుఁగులు:—(ఒడ్డున కెక్కి పోవును.)

మొసలి:—అబ్బా! ఈ యేనుఁగునకు ఎంత బలమున్నది! నీటిలో నుండుటచేత నన్ను ఏమియుఁ జేయలేక పోయెను. నేలమీఁద నున్నయెడల ఒక్క నిముసములోఁ జంపివేసియుండును.

పెద్దఏనుఁగు:—ఓహో! ఇది మొసలి. దీనికి స్థానబల మున్నది! ఒడ్డునకు లాగుటకుఁ బ్రయత్నించెదను. (లాగును.)

మొసలి:—ఏనుఁగు మంచి ఉపాయమును ఆలోచించినది. నన్ను ఒడ్డున కీడ్చుచున్నది. నేను దీనిని నీటిలోనికి లాగెదను. (నీటిలోనికి లాగును.)

పెద్దఏనుఁగు:—ఇఁక నా శక్తి చాలదు.

ఆ. వె. మొసలి గెలువలేను ముందుకాలినిఁ బట్టి
యీడ్చుచుండె బెండు నీడ్చినట్లు
ఎంతొ బరువుగల్గు ఇనుముకూడను నీటి
లోనఁ దేలికగును పూవి యీడ్వ.

మొసలి;—ఈ యేనుఁగు నాకు లొంగిపోయినది. దీనిని నీటి యడుగునకుఁ దీసికొని పోయెదను. దీని మాంసము నాకు జాలదినములు ఆహారమగును. (లాగును.)

పెద్దఏనుఁగు:-ఇఁక నేను బ్రిదుకుట కల్ల. ఇఁక నన్ను దేవుఁడే రక్షింపవలెను. శ్రీహరినిఁ బ్రార్థించెదను.

ఆ. వె. బలము తూలిపోయెఁ బ్రాణముల్ నిలువవు
మొసలి నీటిలోన ముంచుచుండె
నీవె దిక్కు నాకుఁ బ్రోవవే శ్రీహరి!
వేఁడికొనెద భక్తితోడ నిన్ను.

శ్రీహరి:—ఎవరో భక్తులు నన్నుఁ బిలుచుచున్నారు. (ఆలోచించి) మడుగులోనుండి ఏనుఁగు మొఱలు పెట్టుకొనుచున్నది. పాపము మొసలి ఏనుఁగును జంపుచున్నది. ఏనుఁగునకు నాయందు చాలభక్తిగలదు. రక్షించెదను.

తే. గీ. చక్రమా! పోయి మొసలిని జంపివేసి
నన్ను దైన్యముతో వేఁడుచున్నయట్టి
ఏనుఁగును రక్షణముసేయు మిపుడుపొమ్ము
తడవుచేసిన బ్రాణముల్ దక్కవిఁకను.

పెద్దఏనుఁగు:—అమ్మా! దయామయుఁడగు శ్రీహరి నన్ను బ్రతికించినాఁడు. ఇదిగో! చక్రమువచ్చి మొసలిని రెండు తుండెములు చేసినది. ఇఁక ఒడ్డునకుఁబోయిఁబ్రదికె దను. ఇఁక ఎప్పుడును శ్రీహరిని ధ్యానించుకొనెదను.

(పోవును.)

8. కీర్తన.

కనవుమేసి జలంబుం ద్రావంగ - గహనమందలి చెఱువులో
ముసలి యేనుంగు కాలిక్రిందను - మకరినిం బడం ద్రొక్కి తా
మొసలినోటికిం జిక్కి యాకరి - మొఱలు వెట్టినం బ్రేమతో
బిసరుహాక్షుండు పంపెం జక్రము - బీచమడంపంగ నక్రమున్.

9. లెక్కలు.

1. ఏనుంగునకు 4 కాళ్ళు కాలికి 5 గోళ్లుండును. నాలుగు కాళ్ళకు గోళ్ళెన్ని?

2. మొసలికి పైపండ్లు 6. క్రిందిపండ్లు నాలుగు. ఏనుంగును బట్టినపుడు 2 పండ్లు విఱిగినవి. ఇంక నోటిలో నెన్ని పండ్లున్నవి ?

3. బందరునుండి బెజవాడకు 42 మైళ్ళ దూరము. ఏనుంగు గంటకు 14 మైళ్ళు నడచును. బందరునుండి బెజవాడకు ఎన్నిగంటలలోం జేరంగలదు ?

4. ఏనుంగు వీపు మీంద 16 మళ్ళ వెండి, 2 మళ్ళ బంగారము, 1 మణుగు రాంగి, 1 అర్ధమ[illegible]ఇనుము, అర్ధమణుంగు సీసము వేయబడినది. దాం[illegible] పిన మొత్తము బరువెంత ?
